తెలుగు దినపత్రిక
ప్రభాత జయభేరి
jayabheridaily.com
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 183
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
శనివారం, 03-02-2024

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

## జయభేరి అక్షర తూటా



తొమ్మిదిన్నర యేండ్ల లో మాజీ ముఖ్యమంత్రి
ప్రజలతో మాట్లాడిందే లేదు....
దత్తత తీసుకున్న గ్రామాలకు దిక్కేలేదు...

అయ్యో.. కేటీఆర్ సార్....
6 గ్యారంటీ పథకాల్లో ఇప్పటికే రెండు పథకాలు పూర్తయి మరో మూడు పథకాలకు శ్రీకారం చుడుతుంది తెలంగాణ ప్రభుత్వం.
గది మీకు కనబడత లేదా!?
గా పథకాలు ప్రజలకు చేరువు గానియ్య రాదు..
అప్పుడే మంట పెట్టడం ఎందుకు సార్..

ఎక్కువ మాట్లాడితే సీఎం రేవంత్ రెడ్డి సారు
వేప చెట్టు కట్టి ఏలాడదీస్తాడట...

పాయింట్లు తొడిగి లాగుల్లా తొండలు వేస్తాడట...
ఎక్కువ మాట్లాడితే బొంద పెడతాడట....

ఈ మాటలు మేమంటున్నాయ్ కాదు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అంటున్నడు సారు...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889



2 లో

# ప్రభుత్వాన్ని పడగొడతామంటే తోలు తీస్తాం

హైదరాబాద్, ఫిబ్రవరి 2

ప్రభుత్వాన్ని పడగొడతామన్న వారిపై రేవంత్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పండబెట్టి తొక్కుతామని ఇంద్రవెల్లి తెలంగాణ పునర్నిర్మాణ సభలో హెచ్చరించారు. ఆరు నెలలే ప్రభుత్వం ఉంటుందంటున్న బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మూడు నెలలకో, ఆరు నెలలకో కేసీఆర్ సీఎం అవుతారని ఎవడైనా అంటే పళ్లు రాలగొడతామని హెచ్చరించారు. ఆ ఇంటి మీద పిట్టే ఈ ఇంటి మీద వాలితే కాల్చి పడేస్తామని బీఆర్ఎస్ జంపింగ్ జిలానీలను ఉద్దేశించి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.దేశంలో రెండే రెండు కూటములు ఉంటాయని.. ఒకటి మోడీ కూటమి అని, మరొకటి ఇండియా కూటమి అని రేవంత్ వ్యాఖ్యానించారు. కానీ తమ కూటమిలోకి మాత్రం కేసీఆర్ను రానివ్వమని తేల్చి చెప్పారు. బీజేపీకి గానీ, బీఆర్ఎస్ గానీ 6 నుంచి 7 ఎంపీ సీట్లు వస్తే రాష్ట్రాన్ని మళ్లీ మోడీకి అమ్ముకుంటారని రేవంత్ జోస్యం చెప్పారు. మోదీ ఎవరి ఖాతాలోనైనా 15 లక్షలు వేశారా అని రేవంత్ ప్రశ్నించారు.

## స్వయం సహాయక సంఘాలకు పూర్వ వైభవం

- రూ.60కోట్ల విలువైన బాంకు లింకేజీ చెక్కులను సీఎం పంపిణీ
- ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో బతకాలనేదే తమ ఆకాంక్ష
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జయభేరి, ఆదిలాబాద్, ఫిబ్రవరి 2 :

స్వయం సహాయక సంఘాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఆదిలాబాద్లో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. స్వయం సహాయక సంఘాలకు రూ.60కోట్ల విలువైన బాంకు లింకేజీ చెక్కులను సీఎం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ... మహిళలకు అండగా నిలిచేందుకే ప్రభుత్వం.. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని తెలిపారు. త్వరలోనే ప్రియాంక గాంధీని పిలిచి రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో బతకాలనేదే తమ ఆకాంక్ష అని చెప్పారు. త్వరలోనే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని అన్నారు. స్కూళ్లు, హాస్టళ్ల విద్యార్థుల యూనిఫామ్ కుట్టుపని స్వయం సహాయక సంఘాలకే ఇచ్చేలా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అడ్డుకోవాలని కొందరు కుట్ర చేస్తున్నారని... అలాంటి వారు ఊర్లల్లోకి వస్తే తగిన బుద్ధి చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కాగా.. ఇంద్రవెల్లి స్మారక స్థూపం వద్ద సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఇంద్రవెల్లి అమరుల స్మృతి వనం అభివృద్ధికి శంకు స్థాపన చేశారు. ఇంద్రవెల్లి జనసంద్రంగా మారింది. తెలంగాణ పునర్ నిర్మాణ సభకు ప్రజలు భారీగా తరలి వచ్చారు. ఆదిలాబాద్ మంచిర్యాల రూట్లో కిలోమీటర్ల మేర వాహనాలు బారులు దీరాయి. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## జార్ఖండ్ కొత్త సిఎం గా చంపయి సోరెన్ ప్రమాణ స్వీకారం

జయభేరి, రాంచీ ఫిబ్రవరి 2:

జార్ఖండ్ ప్రభుత్వంలో ఏర్పడిన సందిగ్ధత ఎట్టకేలకు వీడింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జేఎంఎం సీనియర్ నేత, మంత్రి చంపయి సోరెన్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యే అలంగీర్ మంత్రిగా ప్రమాణం చేశారు. జార్ఖండ్లో హేమంత్ సోరెన్ అధికార దుర్వినియోగానికి పాల్పడి రూ.600 కోట్ల భూకుంభకోణానికి పాల్పడి అక్రమంగా సంపాదించిన డబ్బును విదేశాలకు తరలించినట్లు ఈడీ ఆరోపించింది. తొలుత హైకోర్టును ఆశ్రయించిన హేమంత్.. తరువాత పిటిషన్ని వెనక్కి తీసుకుని సుప్రీం తలుపు తట్టారు. ఆయన పిటిషన్పై విచారించిన కోర్టు.. తీర్పు వెలువరించింది. ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. దీంతో సోరెన్కు గట్టి ఎదురు దెబ్బ తగిలినట్టైంది. సోరెన్ అరెస్ట్ కాగానే 43 మంది ఎమ్మెల్యేలు తదుపరి సీఎంగా మంత్రి చంపయి సోరెన్కు మద్దతు తెలిపారు. శుక్రవారం గవర్నర్ సమక్షంలో సీఎం ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది.



## కరీంనగర్ లోనే కేసీఆర్ మకాం

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 2:

భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణకు పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కల్వకుంట్ల చంద్రశేఖర్రావు ఇక తన మకాం కరీంనగర్కు మార్చబోతున్నారా.. అక్కడి నుంచే పార్టీని నడిపించబోతున్నారా? ఎంపీ ఎన్నికలు అయ్యే వరకు కరీంనగర్ కేంద్రంగానే పనిచేయబోతున్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది గులాబీ భవన్

మిగతా 2 లో



## ఎంపి ఎన్నికల్లో బీజేపీకి చెక్ పెట్టాలి

జయభేరి, మేడ్చల్ ;

మేడ్చల్ నియోజకవర్గంలో జరిగిన విజయోత్సవ సభలో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు. కేటీఆర్ మాట్లాడుతరూ సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటిలు అమలు చేస్తా అని అంటున్నాడు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి చెక్ పెట్టాలి, కృష్ణా గోదావరి

మిగతా 2 లో



## జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ కు సుప్రీంకోర్టు షాక్

- పిటిషన్ను కొట్టివేస్తూ కోర్టు కీలక వ్యాఖ్యలు

జయభేరి, న్యూఢిల్లీ ఫిబ్రవరి 2

మనీలాండరింగ్ కేసులో తన అరెస్టును సవాలు చేసిన జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ కు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. ఆయన పిటిషన్ను కొట్టివేస్తూ శుక్రవారం కోర్టు కీలక

మిగతా 2 లో


## గంజాయి రవాణా

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 2 :

ఏకంగా పోలీసులే గంజాయి రవాణాకు పూనుకున్నారు. ఆరోగ్యం బాగా లేదని లీవ్ పెట్టి మరీ గంజాయి అక్రమ రవాణాకు యత్నించారు. అయితే తెలంగాణ పోలీసులకు అడ్డంగా దొరికిపోయారు. ఏపీకీ చెందిన ఇద్దరు కానిస్టేబుల్స్ గంజాయి స్మగ్లింగ్ దందా నడిపిస్తూ SOT పోలీసుల చేతికి చిక్కారు. శుక్రవారం తెల్లవారు జామునా బాచుపల్లిలో కారులో గంజాయి తరలిస్తుండగా.. ముందుస్తు సమాచారంతో వారిని పట్టుకున్నారు. 22 కిలోల గంజాయిని వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. వారు కాకినాడ మూడవ బెటాలియన్ ఏపీఎస్పీకి చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ అని తెలంగాణ పోలీసులు నిర్ధారించారు. అనారోగ్యం పేరుతో వారు డ్యూటీకి సెలవు పెట్టి.. ఈ పాడు పనికి పూనుకున్నట్లు తెలిపారు. అధిక డబ్బుకు ఆశపడి ఈ చెడు మార్గాన్ని ఎనుకున్నట్లు తెలంగాణ పోలీసులు తెలిపారు.ఆ వాహనంలో ఉన్న వ్యక్తులను ప్రశ్నిస్తే... కాకినాడలోని 3rd బెటాలియన్ APSP చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ అని తేలింది. వీళ్లిద్దరు గంజాయి స్మగ్లింగ్లో పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించవచ్చు అనే ఆశతో ఈ పని చేసినట్టు విచారణలో బయటపడింది. ఆరోగ్యం బాగాలేదనే మిషతో సెలవు పెట్టి మొదటిసారిగా గంజాయి స్మగ్లింగ్ చేస్తూ హైదరాబాద్ పోలీసులకు చిక్కారు. ప్రస్తుతం ఈ కేసు బాచుపల్లి పోలీస్ స్టేషన్లో విచారణ జరుగుతుంది.







## అమ్మో దొంగ...

జయభేరి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

**మహానగరంలో మాయగాళ్లు అని ఏనాడో ఒక సినిమా వచ్చింది. అది సినిమా కాదు నిజ జీవితంలో కూడా ఇలాంటి టక్కు టమారా గజకర్ణ గోకర్ణ మాయ మనుషులు ఉంటారని భాగ్యనగరంలో జనాలు కోడైకొస్తున్నారు..**

భాగ్యనగరంలో వివిధ రంగాలలో ఉన్న కొందరు కేటుగాళ్లు ఈజీగా డబ్బులు సంపాదించుకోవడానికి ఎన్నెన్నో మార్గాల ద్వారా ప్రజల్ని మోసం చేస్తూ అనేక రకాలుగా ప్రజల నుంచి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు. పెట్టుబడి కింద లక్ష రూపాయలు పెడితే ఎక్కువ మొత్తంలో డబ్బులు వస్తున్నాయి అనే ఆశతో మిడిల్ క్లాస్ కుటుంబాలలోని కొందరు ఆశతో డబ్బును డిపాజిట్ గా చేసి సదరు ఆ వ్యక్తులకు ఇవ్వడంతో ఒక్కసారిగా ఆ వ్యక్తులు కనబడకుండా పోయి వాళ్ళ ఫోను కూడా పనిచేయకుండా పోవడం వల్ల లబోదిబోమని కొట్టుకుంటున్న సందర్భాలు లేకపోలేదు. సైబర్ నేరగాలను పట్టుకోవచ్చు గానీ మనలో మన మధ్యనే మన వెంటే మన చుట్టూ ఉండే ఈ కేటుగాళ్లను పట్టుకోవడం అంత సులువైన పని కాదు. నిత్యం మనతోనే ఉంటారు మనతోనే సంభాషిస్తుంటారు మనతోనే 24 గంటలు మన గురించి గొప్పగా మాట్లాడుతుంటారు. మన వెంటే ఉంటూ మనకే గోతులు తీసే ఇంటి దొంగలను పట్టుకోవడం ఈశ్వరుడి వంతు కూడా కాదు అనే నానుడిని నిజం చేస్తున్న ఈ మోసగాళ్లను ఎవరూ పట్టుకోలేకపోతున్నారు.. పోలీసులకు చెబుదామా కంప్లైంట్ ఇద్దామా అని అనుకుంటే నిత్యం మీతో తిరిగే మీ ఫ్రెండే కదా మీ ఇంటి పక్కన ఉన్న వాళ్లే కదా. మీరే నమ్మి ఇచ్చారు కదా అనే సవాలక్ష ప్రశ్నలు పోలీసుల నుంచి ఎదుర్కోవాల్సి వస్తుందని



అనేకమంది సిగ్గుతో తలవంచుకొని కాలం ఒడిలో కన్నుమూస్తున్నారు. ఇది ఇలాగే వదిలిపెడితే భాగ్యనగరం పూర్తిగా మాయ మాటల దొంగల ఊబిలో పడి కుటుంబాలు రోడ్డున పడిపోతాయి. ఇలాంటివి నగరంలో ఎన్నో జరుగుతున్న మచ్చుకు కొన్ని వివిధ దినపత్రికల్లో వస్తున్నాయి. తాజాగా భాగ్యనగరంలో జర్నలిస్టుల ముసుగులో ఫేక్ ఐడి కార్డులు చూపిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నవారు చాలామంది ఉన్నారు. ఇల్లు ఇప్పిస్తామని చెప్పడం అక్రిడేషన్ కార్డులు ఇప్పిస్తామని చెప్పడం, ఇలా రకరకాలుగా మాటలు మాట్లాడి బురిడీ కొట్టించే నకిలీ జర్నలిస్టుల బాగోతం ఇది.. జర్నలిస్టుల ముసుగులో ఉన్న దొంగలు వీళ్లు... నమ్మకాన్ని వమ్ము చేస్తూ నయా వంచకులు మాయా లోకంలో మరింతగా పుట్టుకొస్తున్నారు... ఒకవైపు రక్షణ వ్యవస్థ బలంగా ఉంటూ నిరంతరం నిగా పెడుతున్న ఈ కేటుగాళ్లు మాత్రం నిత్యం మన మధ్యనే ఉంటూ మన స్నేహితులుగానే ప్రవర్తిస్తూ మన నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తారు. ధనం మూలం ఇదం జగత్ అని ఏనాడు అన్నారో కానీ స్నేహం ముసుగులో డబ్బులు వసూలు చేసే ఈ దొంగలను ఎవరు పట్టుకోవాలి అని బాధితులు లగోది ఇవ్వమని మొత్తుకుంటున్నారు...

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## ప్రభుత్వాన్ని పడగొతామంటే తొలు తీస్తాం

దేశంలో రెండే రెండు కూటములు ఉంటాయని.. ఒకటి మోడీ కూటమి అని, మరొకటి ఇండియా కూటమి అని రేవంత్ వ్యాఖ్యానించారు. కానీ తమ కూటమిలోకి మాత్రం కేసీఆర్ను రానివ్వమని తేల్చి చెప్పారు. గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కు తగ్గలేదన్నారు. అడవి బిడ్డల ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామని చెప్పారు. ఇక్కడి నుంచే కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేస్తామని సమర శంఖారావాన్ని పూరించామని చెప్పారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కొందరి చేతుల్లో బందీ అయిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆదివాసీల బిడ్డలను ఆదుకుంటామని తెలిపారు. ఆదివాసీలను ఆదుకునేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించింది లేదన్నారు. తన కుటుంబానికి ఉద్యోగాలు తప్ప అమరవీరులను, ఈ రాష్ట్ర యువతను కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పట్టించుకోలేదన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రం ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో ఇప్పటికైనా ఆలోచించమని రేవంత్ రెడ్డి కోరారు. పదిహేను రోజుల్లో పదిహేను వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు వేల స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేశామని చెప్పారు. ఆదిలాబాద్ను దత్తత తీసుకుని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. హెలికాప్టర్ నుంచి చూస్తే ఎడారిలా కనిపిస్తుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు కట్టే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. పార్లమెంటు స్థానాలు బీఆర్ఎస్ కు ఎన్ని ఇచ్చినా మోదీకి అమ్ముకున్నారని, మళ్లీ ఇస్తే అదే జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. మోదీ దగ్గర గులాంగిరీ చేయడానికే రేవంత్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రజల వద్దకు వస్తున్నారని రేవంత్ అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ను గెలిపించాలన్నారు. 10 సంవత్సరాలుగా స్టాఫ్ నర్సు పోస్టులనే భర్తీ చేశారా. బిల్లా రంగాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తాం. కవిత ఎంపీగా ఓడిపోతే ఎమ్మెల్సీని చేసినప్పుడు అశోక్ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్డులో విద్యార్థులు గుర్తురాలేదా అని మండిపడ్డారు. త్వరలోనే లక్ష మంది మహిళలకు రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తాం. ఇది ప్రజలకోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వం. గద్దర్ ఉసురుతగిలి పోయారు. 'దళిత గిరిజన దండోరా సభ'ను ఇక్కడే నిర్వహించుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇంద్రవెల్లి మట్టికి గొప్పతనం ఉందన్నారు. ఇక్కడ వేసే అడుగులో పోరాట పటిమ ఉందన్నారు. చరిత్ర పుటలో పౌరుషం గురించి చర్చించాలంటే రాంజీగోండ్ గురించి ప్రస్తావించాలని చెప్పారు. రాంజీగోండ్ పోరాట స్ఫూర్తిని ఆర్శంగా తీసుకున్నాని రేవంత్ తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం వెనుకబడ్డ ఆదిలాబాద్ ను దత్తత తీసుకుంటామని సిఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అందులో భాగంగానే శుక్రవారం రూ 60 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని వెల్లడించారు. ఆదివాసీ ప్రాంతాన్ని అభివృద్ధివైపు నడిపించే బాధ్యత తీసుకుంటామని పేర్కొన్నారు. గూడేలకు రోడ్లు, నాగోబా ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు.

## గంజాయి రవాణా

మరోవైపు డ్రగ్స్తో పట్టుబడ్డ లావణ్యకేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసు మొత్తం లావణ్య చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆమె బ్యాక్గ్రౌండ్ తవ్వితీస్తున్నారు పోలీసులు. విజయవాడ నుంచి ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వచ్చింది లావణ్య. జల్సాలకు అలవాటుపడి టాలీవుడ్లో ఛాన్స్ల కోసం యత్నించింది. మ్యూజిక్ టీచర్గా పనిచేస్తూ చిన్న సినిమాల్లో హీరోయిన్గా నటించింది. షార్ట్ ఫిలిమ్స్లో హీరోయిన్గా నటిస్తూ జల్సాలకు అలవాటు పడింది లావణ్య. ఒక హీరోకు పరిచయమై లవర్గా మారింది. వరలక్ష్మి టిఫిన్స్ డ్రగ్స్ కేసులో అనుమానితురాలుగా ఉన్న లావణ్య.. చిత్ర పరిశ్రమలో పలువురికి డ్రగ్స్ సరఫరా చేసినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. లావణ్య సోషల్ మీడియా అకౌంట్లతో పాటు వ్యక్తిగత చాట్ పరిశీలిస్తున్నారు. లావణ్యకు చాలామంది వీఐపీలతో పరిచయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కోర్టు అనుమతితో లావణ్యను కస్టడీలోకి తీసుకొని విచారించేందుకు సిద్ధమయ్యారు పోలీసులు.

## కరీంనగర్ లోనే కేసీఆర్ మకాం

నుంచి. అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవం నేపథ్యంలో లోక్సభ ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ చూస్తోంది. ఈ ఎన్నికల్లో కూడా గత సీట్లకన్నా తగ్గితే పార్టీ ఉనికే ప్రశ్నార్థకం అవుతుందని గులాబీ నేతలు గుబులుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ వ్యూహాత్మకంగా తన మకాం ఉత్తర తెలంగాణకు మార్చాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. కరీంనగర్ ఉద్యమాల గడ్డ. బీఆర్ఎస్కు కంచుకోట. 2014, 2018 ఎన్నికల్లో 13 స్థానాలు ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 12 బీఆర్ఎస్ గెలిచింది. కానీ 2023లో కాంగ్రెస్కు 13 స్థానాల్లో 10 చోట్ల ఓడిపోయింది. కేవలం జగిత్యాల, కరీంనగర్, హుజూరాబాద్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో కేసీఆర్ లోక్సభ ఎన్నికల్లో పార్టీని కరీంనగర్ నుంచే నడిపించాలని చూస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్తోపాటు ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో బీజేపీ బలంగా ఉంది. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీగా అర్వింద్, ఆదిలాబాద్ ఎంపీగా సోయం బాపూరావు ఉన్నారు. ఈ ముగ్గురూ వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమంటున్నారు. మరోవైపు ఈ మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ బలహీనంగా ఉంది. ఈ నేపథ్యంలో ఈ మూడు స్థానాల్లో బీఆర్ఎస్ను బలోపేతం చేయడంతోపాటు బీజేపీని ఓడించాలని కేసీఆర్ భావిస్తున్నారు. అందుకోసమే తన మకాం కరీంనగర్కే మార్చాలనుకుంటున్నారు. తద్వారా ఉత్తర తెలంగాణలో బలపడుతున్న బీజేపీని దెబ్బతీయాలని చూస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో నిజాబాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఆరు నియోజవర్గాల్లో బీజేపీ గెలిచింది. దీంతో కేసీఆర్ బీజేపీనే టార్గెట్గా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తన ఫాంహౌస్లో కాలుజారి పడ్డారు. తుంటి ఎముక విరగడంతో సర్జరీ కూడా అయింది. ప్రస్తుతం ఆయన కోలుకుని చేతికర్ర సహాయంతో నడుస్తున్నారు. ఫిబ్రవరి 1న ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణం చేశారు. ఈ నేపథ్యంలో త్వరలోనే కేసీఆర్ కరీంనగర్కు వస్తారని తెలుస్తోంది. ఈమేరకు ఉత్తర తెలంగాణ భవన్లో మార్పులు చేస్తున్నారు. తీగలగుట్టపల్లిలోని భవనంలో కేసీఆర్ ఉండేందుకు అనుగుణంగా మార్పులు చేశారు. తుంటి ఎముక ఆపరేషన్ నేపథ్యంలో భవనంలో లిఫ్ట్ కూడా ఏర్పాటు చేశారు. మంచి రోజులు చూసుకుని కేసీఆర్ తన మకాం కరీంనగర్కు మారుస్తారని తెలుస్తోంది.

## ఎంపి ఎన్నికల్లో బీజేపీకి చెక్ పెట్టాలి

జీవ నదులు, కృష్ణా లో మన వాటాను బీజేపీ కేంద్ర ప్రభుత్వం తేల్చలేదు. మన వాటా చెప్పకుండానే ఆ బోర్డుకు మన కృష్ణా జలాలను తాకట్టు పెట్టారు. మల్లారెడ్డి తో పోటీ పడే పరిస్తితి ఎవరికి లేదు. ప్రజల కోసం పని చేసే నాయకుడు మల్లారెడ్డి. 420 హామిలు ఇచ్చిన రేవంత్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి. మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు 2 లక్షలు లోన్ తీసుకోమన్నారు నేను మాఫీ చేస్తా అన్నారు మాఫీ ఎటుపోయిందో. కోటి 57 లక్షల మంది ఆడ బిడ్డలు 2500 కోసం వేచి చూస్తున్నారని అన్నారు. ఆరున్నర లక్షల మంది ఆటో డ్రైవర్లు కడుపుకొట్టరు. ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని, 420 హామీలు అమలు చేస్తా అన్నారు. రేవంత్ లాంటి వాళ్ళను చాలా మందిని చూసాము. ఎంతో మంది తిస్మార్ ఖాన్ లను మాయం చేసి తెలంగాణా తెచ్చారు కేసీఆర్. ఎవరికి అన్యాయం జరిగిన అందరం బస్ వేసుకొని వస్తాము. మన బాస్ లు ఢిల్లీ, గుజరాత్ లో లేరు. తెలంగాణ మాట ఢిల్లీ లో వినబడాలి అంటే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు ఓటు వేయాలి. ప్రశ్నించే గొంతుక అని మల్కాజ్ గిరి ఎంపి అయ్యారు. ఎంపీ గా రేవంత్ ఏమి చేయలేదు. లంకె బిందెల కోసం వెతికే వారు అధికారంలోకి వచ్చారు. సెక్రటేరియట్ లో కంప్యూటర్లు, పేపర్లు ఉంటాయి, లంకె బిందెలు ఉండవు. మేము ప్రజల తరుపున పోరాడుతాము, కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని వారు నెరవేర్చే వరకు పోరాడుతాం. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చిన గులాబీ జెండాకు ఓటు వేస్తేనే మన గొంతుక ఉంటదని అన్నారు.

## సోరెన్ కు సుప్రీంకోర్టు షాక్

వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా ఈ అంశంలో తాము జోక్యం చేసుకోలేమని, హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. మనీలాండరింగ్ కేసులో ఈడీ శుక్రవారం మధ్యాహ్నం ఆయన్ని అరెస్ట్ చేసింది. జార్ఖండ్లో హేమంత్ సోరెన్ అధికార దుర్వినియోగానికి పాల్పడి రూ.600 కోట్ల భూకుంభకోణానికి పాల్పడి అక్రమంగా సంపాదించిన డబ్బును విదేశాలకు తరలించినట్లు ఈడీ ఆరోపించింది. ఈ క్రమంలో ఆయనపై కేసు నమోదు చేసింది. తొలుత హైకోర్టును ఆశ్రయించిన హేమంత్.. తరువాత పిటిషన్ని వెనక్కి తీసుకుని సుప్రీం తలుపు తట్టారు. ఆయన పిటిషన్పై విచారించిన కోర్టు.. తీర్పు వెలువరించింది. ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. దీంతో సోరెన్కు గట్టి ఎదురు దెబ్బ తగిలినట్టైంది. ఇప్పటికే జేఎంఎం, కాంగ్రెస్కు చెందిన 43 మంది ఎమ్మెల్యేలు తమ తదుపరి సీఎంగా మంత్రి చంపయి సోరెన్కు మద్దతు తెలిపారు.

కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# నైపుణ్య శిక్షణకు.. కేరాఫ్ తెలంగాణ

**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరిన దగ్గర నుంచి 6 గ్యారంటీ పథకాలను అమలు చేసే విషయంతో పాటు తెలంగాణలో ఉన్న దాదాపు 35 లక్షల నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణను ఇప్పించేందుకు తెలంగాణలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని దానికి సంబంధించిన పనులు వేగవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో నిరుద్యోగతను పారద్రోలడానికి 35 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కావలసిన సహాయ సహకారాలు తోడ్పాటు స్కిల్ యూనివర్సిటీని విజయవంతంగా నడపాలంటే కావాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటు, ఏ విధంగా ఉండాలి? అనేక విషయాలపై 'జయభేరి' కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర విశ్లేషణ...**



జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన దగ్గర్నుంచి అనేకమైన విప్లవాత్మకమైన మార్పులను తీసుకొస్తుంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చక చక పనులు సాగుతున్నాయి. అసలు మన రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఇంతకుముందు ఎప్పుడు లేదు. తెలంగాణలో 35 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని గత 50 సంవత్సరాలలో ఆలోచించని విధంగా కేవలం రాష్ట్రం సాధించుకున్న 10 సంవత్సరాలలో ఈ ఆలోచన రావడం నిజంగా విప్లవాత్మకమైన మార్పు అని చెప్పవచ్చు. పట్టణ గ్రామీణ పరిసర ప్రాంతాల్లో నివసించే యువత తమ చదువుల్లో ఇంటర్మీడియట్ వరకు చదివి ఆపేసి ఏదో ఒక పనికి పూనుకుంటున్నారు. ఇలా జీవితాన్ని ఇంటర్మీడియట్ దశలోనే ఉపాధి కరువు పనికి పోవడం దొరికిన పనిని చేసుకోవడం ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని మనం బయటికి తీయలేకపోతున్నాం. సాధారణంగా 8, 9, 10, 11, 12 తరగతిలో చదివే విద్యార్థిని విద్యార్థుల్లో కచ్చితంగా స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి పాఠ్యపుస్తకాలను ఏర్పాటు చేయాలని, మన భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఈనాడు తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. కానీ ఆ దిశగా చిన్న చిన్న తరగతుల్లో ఉన్నప్పుడే విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని గుర్తించి వాటికి తగినట్టుగా పాఠ్యాంశాన్ని చేర్చి 12వ తరగతి లోపే వారిని ప్రయోజకులుగా చేస్తే కనుక నిరుద్యోగ సమస్య ఒక్కసారిగా కాకపోయినా రాను రాను తెలంగాణలో నిరుద్యోగతను నిర్మూలించడానికి అవకాశం ఉంటుంది. సంస్కృతంలో ఒక చక్కనైన పద్యం తాగింది దాన్ని తెలుగులో పుస్తక పఠనంతో చదివే చదువు విద్యా విషయంలో వాళ్ళు ప్రయోజకులైన వాళ్ళు మూర్ఖులతో సమానం. కానీ అనుభవ పూర్వకంగా పుస్తక పఠన చేసేవాళ్లు గొప్పవారిగా అవుతారు అనేది సంస్కృతంలో వ్రాసి ఉంది. అంటే దాదాపు మన దగ్గర పుస్తక పఠన చేసేవాళ్లే ఎక్కువగా ఉన్నారని అలా చేయకూడదని అనుభవ పూర్వకంగా అంటే యువతలోని నైపుణ్యాన్ని బయటికి తీసి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే రాష్ట్రంతో పాటు దేశం సమగ్ర ఆర్థిక అభివృద్ధిని సాధిస్తుందనేది ఇందులో దాగిన సత్యం.

తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం సంతోషకరం. ఈ యూనివర్సిటీ ఒకేషనల్ కోర్సులు 5వ తరగతి నుండి స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించిన పాఠ్యపుస్తకాలను ఇందులో విద్యార్థులకు అందించాలి. అలాగే విద్యార్థుల్లో ఎలాంటి నైపుణ్యం దాగి ఉంది అని తెలుసుకునే వారికి పెయింటింగ్ మెకానిక్ ఇలాంటి రంగాల్లో వారి ఆలోచనలకు పదును పెడుతూ ఎనిమిదో తరగతి పాసైన తర్వాత వారికి టెక్నికల్గా 36 కోర్సులు ఉన్న తరుణంలో ఏదో ఒక కోర్సులో వారి నైపుణ్యాన్ని బట్టి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఇలాంటి స్కిల్ యూనివర్సిటీలపై ఎంతైనా ఉంటుంది. 12వ తరగతి చదివిన పై విద్యార్థులకు బ్యాచిలర్ స్కిల్స్ మాస్టర్స్ లొకేషన్స్ మాస్టర్ స్కిల్స్ అనే వివిధ రకాల కోర్సులను స్కిల్ యూనివర్సిటీ ద్వారా పరిచయం చేసి డిగ్రీ పొందిన వారికి ఒకేషనల్ కోర్సెస్ లో అభివృద్ధిని సాధించేందుకు వారికి చేయూతనందిస్తూ ప్రాక్టికల్ నాలెడ్జ్ ని ప్రోగ్రామింగ్ ను ఇలాంటి యూనివర్సిటీలలో బోధిస్తూ సాధ్యమైనంతవరకు విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకమైన ఆలోచనలను వెలికి తీయాలి. ఇలాంటి స్కిల్ యూనివర్సిటీలలో కావలసిన సౌకర్యాలు ప్రమాణాలను బట్టి ఒక్కసారి ఆలోచిస్తే ఇక్కడ ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఇండస్ట్రీస్ తో కొలాబరేషన్ మ్యానుఫ్యాక్చరర్ సర్వీసింగ్ ఆర్గనైజేషన్ ఇలాంటి కోర్సులు విద్యార్థుల నైపుణ్యాన్ని బట్టి వారిని ప్రోత్సహిస్తూ చేయూతనందించాలి అలా చదివిన చదువు జీవితంలో వారికి ఉపయోగపడుతూ ఇండస్ట్రీలను కొలాబరేషన్ యూనివర్సిటీలు చేసుకోవడం ద్వారా కొద్ది కాలంలోనే వారికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుంది. అలాగే విద్యార్థులకు లాంగ్ టర్మ్ షార్ట్ టర్మ్ కోచింగ్ లను ఏర్పాటు చేస్తూ విభిన్న రంగాల్లో వారి నైపుణ్యాన్ని బట్టి వారికి శిక్షణను అందించాలి.

మనదేశంలో మన రాష్ట్రంలో నిరుద్యోగ యువకలుగా మారడానికి అసలు కారణం కేవలం పాఠ్యపుస్తకాలు చదివి పరీక్షలు రాసి వదిలేయడమే... వారు చదివే చదువు వారి జీవితానికి పనికి రాకుండా పోవడం ఎందుకు మంచి ఉదాహరణ. అలా 12వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు జీవితంలో పై చదువులు చదువుకోలేక ఆర్థిక భారంతో నిరుద్యోగ భారాన్ని మోస్తూ కేంద్ర ప్రభుత్వం అందించే పనికి ఆహార పథకంలో కార్మికులుగా మారిపోతున్నారు. దీని ద్వారా రోజురోజుకు తెలంగాణలో నిరుద్యోగ భారం ఎక్కువగా పడుతుంది. 1997లో నిరుద్యోగ భారాన్ని తగ్గించేందుకు ఆనాటి ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ లో డిజైనింగ్ సర్వీసెస్ ఇలాంటి కరికులను డిజైన్ చేయాలని నిర్ణయించినప్పటికీ అది తూతూ మంత్రంగానే ముగిసిపోయింది. చాలా ఏండ్ల తర్వాత స్కిల్ గ్యాప్ ను పూడ్చడానికి మళ్లీ తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మంచి ఆలోచన నిర్ణయాన్ని తీసుకొని నిరుద్యోగ భారాన్ని తగ్గించేందుకు స్కిల్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేయాలన్న ఆలోచన ఇప్పుడు అందరికీ ఆమోదయోగ్యంగా మారింది. ఇక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలు పారిశ్రామిక దిగ్గజాల తోడ్పాటు ఎంతైనా అవసరం. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో సద్భావన కలిగి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి స్కిల్ డెవలప్మెంట్ కోర్సెస్ ను చెన్నై నుండి అందిస్తున్నారు. దీనిలో 50% ఐటిఐలు విజయవంతంగా నడుస్తున్నాయి. ఒక గ్రామీణ ప్రాంతంలోని యువతి యువకులను ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తోంది దానికి తగ్గ ప్రణాళికలు కూడా రచిస్తూ పరిశ్రమల భాగస్వామ్యాన్ని అందిస్తోంది.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒంటరిగా స్కిల్ యూనివర్సిటీలను నడపలేవు దీనికి తోడుగా ప్రభుత్వం మరియు ఇండస్ట్రీలు కలిసి ఒక్కటిగా పని చేయాలి. యువతలోని నైపుణ్యాన్ని వెలికి తీసి యూనివర్సిటీకి అనుసంధానంగా ఉన్న ఇండస్ట్రీస్ ని యూనివర్సిటీల సహాయ సహకారాలతో స్కిల్ డెవలప్మెంట్ లో చదువుకున్న విద్యార్థులను ఆయా ఇండస్ట్రీస్ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఉండాలి. ఇప్పటికే సిఎస్ఆర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం కేంద్ర పారిశ్రామిక దిగజాలతో కలిసి అనేక ఉపాధి అవకాశాలను ఇండస్ట్రీస్ భాగస్వామ్యాన్ని వహిస్తున్నాయి... నిజానికి 35 లక్షల మందికి తెలంగాణలో ఉపాధి అవకాశాలు కల్పించాలి అంటే అంత మామూలు విషయం కాదు. కేవలం ఒక్క తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తే ఇంత భారీ మొత్తంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించవు. ప్రైవేటు ప్రభుత్వ యూనివర్సిటీలు విద్య విషయంలో ఎలా ఉన్నాయో అలానే స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలు అనేకంగా తెలంగాణలో భారీగా నెలకొల్పాలి. స్కిల్ యూనివర్సిటీలలో రకరకాల స్కిల్ డెవలప్మెంట్ కోర్సెస్ను జతచేస్తూ ఆయా ఇండస్ట్రీస్ ని కొలాబరేషన్ తీసుకొని వారితో మమేకమై విద్యార్థులను నైపుణ్య శిక్షణలో తీర్చిదిద్ది ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించే లాగున స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలు బాధ్యతలు తీసుకోవాలి వీటికి ప్రభుత్వం తోడ్పాటు సహాయ సహకారాలు కావలసిన బడ్జెట్ను ఆయా స్కిల్ యూనివర్సిటీలకు అందించాలి. విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి విద్యార్థులకు మెకానిక్ పెయింటింగ్ ఒకేషనల్ కోర్సెస్ ఇండస్ట్రీస్ లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే కోర్సెస్ ఇలా విభిన్న రకాల ఒకేషనల్ కోర్సెస్ అభ్యసించి రానున్న తెలంగాణలో నిరుద్యోగ భూతాన్ని పారద్రోలు ఎందుకు ప్రతి ఒక్క యువత నడుము కట్టి వారిలో ఉన్న స్కిల్ అంటే నైపుణ్యాన్ని బయటికి తీస్తూ ఆయా యూనివర్సిటీలో చదువుకొని జీవితంలో ఉపాధి అవకాశాలు దక్కించుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలి... ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని యువతి యువకులకు స్కిల్ యూనివర్సిటీ ఒక్కటే సరిపోదు ఇంకా అనేకంగా ప్రభుత్వ ప్రైవేటు స్కిల్ యూనివర్సిటీలు ముందుకు వచ్చి విరివిగా యూనివర్సిటీలను నెలకొల్పి విద్యార్థుల్లో దాగిన నైపుణ్యాన్ని బయటకి తీస్తే నిజంగా బంగారు తెలంగాణగా మనం రేపటి తెలంగాణలో చూడవచ్చు..నిజంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం ఇది ఒక విప్లవాత్మకమైన చారిత్రాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టినట్టు అవుతుంది.



...కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, కవి, సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

# 10 రోజుల్లో అయోధ్య శ్రీ రాముడికి రూ.11 కోట్లకుపైగా విరాళాలు

**తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి హుండీ ఆదాయంతో పోటీ పడుతున్న శ్రీ రాముడు**

అయోధ్య ఫిబ్రవరి 2

ఉత్తరప్రదేశ్లోని అయోధ్య రాములవారి గుడికి రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి హుండీ ఆదాయంతో శ్రీ రాముడు పోటీ పడుతున్నాడని భక్తులు అంటున్నారు. జనవరి 22న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాములవారి ప్రాణ ప్రతిష్ఠ జరగ్గా.. గడిచిన 10 రోజుల్లో వచ్చిన ఆదాయం రికార్డు నెలకొల్పింది. గత నెల 22 నుంచి ఫిబ్రవరి 1 వరకు 25 లక్షల మంది భక్తులు రామచంద్రుడిని దర్శించుకున్నట్లు అయోధ్య రామ జన్మ భూమి ట్రస్ట్ తెలిపింది. ఆలయానికి ఇప్పటివరకు రూ.11 కోట్లకుపైగా విరాళాలు సమకూరాయని ట్రస్ట్ వెల్లడించింది. హుండీల్లో రూ.8 కోట్లు, చెక్కులు, ఆన్లైన్ చెల్లింపుల ద్వారా రూ.3 కోట్ల 50 లక్షలు విరాళాలు వచ్చాయన్నారు. దేవాలయ ప్రాంగణంలో భక్తులు కానుకలు ఇచ్చేందుకు 4 హుండీలను ఏర్పాటు చేశారు. నడకమార్గంలో వీటిని ఏర్పాటు చేశారు. ఇవే కాకుండా డిజిటల్ విరాళాలు అందించేందుకు 10 కంప్యూటరైజ్డ్ కౌంటర్లు ఉన్నాయి. చెక్కులు, ఇతర ఆన్లైన్ చెల్లింపు పద్ధతుల ద్వారా కానుకలు సమర్పించవచ్చు. 11 మంది బ్యాంకు ఉద్యోగులు, ముగ్గురు ఆలయ ట్రస్టు సిబ్బందితో సహా 14 మంది హుండీ కానుకలు లెక్కించారు. ఈ ప్రక్రియ పటిష్ఠ భద్రత మధ్య జరిగింది. చలిగాలులు తగ్గడంతో అయోధ్యకు రాబోయే భక్తుల సంఖ్య మరింతగా ఉంటుందని తద్వారా వచ్చే ఆదాయం కూడా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగినట్లు ఏర్పాట్లు చేస్తున్నారు.

**నాన్స్టాప్ విమాన సేవలు..**

యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కలిసి ఇటీవల స్పైస్ జెట్ విమాన సేవల్ని ప్రారంభించారు. దర్భంగా, అహ్మదాబాద్, చెన్నై, జైపూర్, పట్నా, ఢిల్లీ, ముంబయి, బెంగళూరు నుంచి అయోధ్యకు వచ్చే భక్తులకు స్పైస్ జెట్ నాన్ స్టాప్ సేవల్ని అందించనుంది.



# సమిష్టిగా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలి

- సింగరేణి సిఎండి బలరాం
- 60 రోజుల్లో 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తే లక్ష్యం
- రోజుకు 2.3 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి, రవాణా

**జయభేరి, ఇల్లందు సింగరేణి :**

దేశ ఇంధన అవసరాల కోసం 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని ఏరియా జీఎంలకు సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ దిశా నిర్దేశం చేశారు. సింగరేణి భవన్ లో శుక్రవారం దేశ, రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చేందుకు వీలుగా ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ సాధించాల్సిందేనని.. దీని కోసం అందరూ సమష్టిగా, ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగాలని సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు ఉత్పత్తి పురోగతి, నూతన ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న వేసవిలో విద్యుత్ డిమాండ్ గరిష్టంగా ఉంటుందని.... ఈ నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలు నిరాటంకంగా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి వీలుగా సింగరేణితో ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ కేంద్రాలకు తగినంతగా బొగ్గు రవాణా చేయాలని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోవడానికి మిగిలిన రెండు నెలల కాలంలో ఇంకా 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోజుకు కనీసం 2.3 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి చేస్తే నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా ఆశాజనంగా ఉందని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 10 నెలల కాలంలో 56.7 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకోగా 56.3 మిలియన్ టన్నులను సాధించగలిగామని.. గత ఏడాది ఇదే సమయానికి సాధించిన ఉత్పత్తి లక్ష్యంపై 4 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే 56.7 మిలియన్ టన్నుల బొగ్గు రవాణాను లక్ష్యంగా నిర్దేశించుకోగా... 57.23 మిలియన్ టన్నులను రవాణా చేశామని.. గత ఏడాదితో పోల్చితే బొగ్గు రవాణా విషయంలో 6 శాతం వృద్ధి నమోదైందని వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 344 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించామని.. గత ఏడాది తో పోల్చితే 4 శాతం అధికమన్నారు. అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 60 రోజుల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి వీలుగా రోజుకు 15.6 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తి పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా భూపాలపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాల్లో ఉత్పత్తి పెంపుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయా ఏరియాల జీఎంలను ఆదేశించారు. ఓవర్ బర్డెన్ తొలగింపు కాంట్రాక్టర్లు నిర్దేశిత సంఖ్యలో యంత్రాలను అందుబాటులో ఉంచేలా చూడాలని ఆదేశించారు. వారి పనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలన్నారు. అలాగే నూతన ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహిస్తూ... ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టాలనుకున్న ఒడిశా లోని నైనీ కోల్ బ్లాక్, కొత్తగూడెం ఏరియాలోని వీకే కోల్ మైన్, బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి ఓసీ, ఇల్లందు ఏరియాలోని జేకే ఓసీ గని ప్రారంభానికి కావాల్సిన అటవీ, పర్యావరణ అనుమతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొత్తం 19.80 మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్న ఈ ప్రాజెక్టులను వీలైనంత త్వరగా ప్రారంభించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించుకోవాల్సిన రామగుండం3 ఏరియాలోని ఆర్జీ కోల్ మైన్, బెల్లంపల్లి ఏరియాలోని ఎంవీకే ఓసీకి సంబంధించి అనుమతుల కోసం ప్రయత్నాలను ముమ్మరం చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో సంస్థ డైరెక్టర్లు శ్రీ డి.సత్యనారాయణరావు(ఈ అండ్ ఎం), శ్రీ ఎన్.వి.కె. శ్రీనివాస్ (ఆపరేషన్స్), శ్రీ జి.వెంకటేశ్వరరెడ్డి(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) శ్రీ జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) శ్రీ ఎం.సురేశ్, జీం(సీపీపీ) శ్రీ జక్కం రమేశ్, జీఎం(మార్కెటింగ్) శ్రీ జి.దేవేందర్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.









## నూతనంగా నిర్మించనున్న భూగర్భ డ్రైనేజి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ ధరణి కాలనీ యందు నూతనంగా నిర్మించనున్న భూగర్భ డ్రైనేజి సుమారు రూ.10 లక్షలు, సుదర్శన్ కాలనీ యందు సుమారు రూ. 11 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డునులను మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ సుభాష్ నాయక్ కలిసి ప్రారంభించారు. అనంతరం పాలక మండలి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మేయర్, కార్పొరేటర్లను కాలనీ వాసులు సన్మాణించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**జయభేరి, టేకులపల్లి :**

గత 5సంవత్సరాలుగా పంచాయతీ అభివృద్ధికి సహకరించిన పంచాయతీ ప్రజలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని కోయగూడెం సర్పంచ్ కోరం ఉమా అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన సభలో మాట్లాడుతూ.. సర్పంచ్ గా ఐదు సంవత్సరాల పాలన నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఆధ్వర్యంలో సర్పంచ్ దంపతులను సన్మానించారు వారి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాల సంధ్య, ప్రత్యేక అధికారి నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ కోరం సురేందర్, సత్యనారాయణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మాలమహానాడు గ్రామకమిటీ ఎన్నిక

**జయభేరి, జయశంకర్ :**

జయశంకర్ జిల్లా మహాముత్తారం మండలం లోని స్తంభం పల్లి PK గ్రామ కమిటీని జాతీయ మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్ ఆదేశాలమేరకు మాలమహానాడు మండల అధ్యక్షులు బొబ్బిలి రాజు, మండల ఉపాధ్యక్షులు మానేటి మహేందర్, మండలప్రాధానకార్యదర్శి Ch. మల్లేష్, బొల్లెడ్ల వెంకటయ్య, మానేటి శ్రీనివాస్, ఆధ్వర్యంలో స్తంభంపల్లి PK గ్రామకమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా మానేటి సృజన్, ఉపాధ్యక్షులుగా మానేటి తేజ, ప్రధానకార్యదర్శి మాస్కురి సాగర్, సహాయకార్యదర్శిగా మెదిపెల్లి వెంకటేష్, కోశాధికారిగా మాదారపు క్రిష్టయ్య, ప్రచారకార్యదర్శి మెడిపెల్లి దుర్గయ్య. కార్యవర్గసభ్యులు.. ముల్కల ఉపేందర్, మాదారపు ఉదయ్, మెడిపెల్లి రాజు, మానేటి అశోక్, మానేటి రోహిత్, మెడిపెల్లి వినయ్, మానేటి విజయ్, చింతల మనోహర్, మానేటి సదవలి, మానేటి రాజులను ఏకగ్రీవంగా ఏనుకోవడం జరిగింది.



## అభివృద్ధే ధ్యేయంగా పనిచేశా

- అలియబాద్ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్

**జయభేరి, ఫిబ్రవరి 2 :**

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర ఎంతో కీలకం అని , పదవిలో లేకున్నా కూడా గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అలియబాద్ గ్రామ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్ పేర్కొన్నారు.సర్పంచ్ ల పదవీ కాలం ముగియడంతో శామిర్ పేట్ మండలం అలియబాద్ గ్రామ పంచాయితీ పాలక వర్గానికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి మరియు వార్డు సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం కృషి చేశానని వెల్లడించారు. ఈ 5 సంవత్సరాల కాలంలో తనకు అందరూ సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ప్రభుత్వం, పంచాయతీ నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ఇకపై ప్రత్యేక అధికారుల పాలనలో కూడా ఇదే తరహాలో అభివృద్ధి కి అన్ని విధాలుగా సహకరిస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, కారోబర్లు అనిల్, సుధాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## ఘన సన్మానం

**జయభేరి, ఇల్లందు :**

సర్పంచుల పదవి కాలం ముగిసిన నేపథ్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తిలక్ నగర్ సర్పంచ్ దనసరి స్రవంతిని ఎంపీడీవో బాలరాజు, ఎంపీ ఓ చిరంజీవి, కార్యదర్శి తిరుపతి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. సర్పంచ్ చేసిన సేవలను కొనియాడారు.

## కోరం దంపతులను సన్మానించిన గ్రామస్తులు



**జయభేరి, టేకులపల్లి :**

ఐదు సంవత్సరాల సర్పంచ్ పదవి కాలం ముగిసిన నేపథ్యంలో కోయగూడెం గ్రామపంచాయతీ దంతల తండాకు చెందిన వారి ఆధ్వర్యంలో సర్పంచ్ కోరం ఉమా సురేందర్ లను శాలువాతో సత్కరించి, ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, సురేష్ ప్రసాద్, రామారావు, సందీప్, నాగు పకీర, మోహన్, శ్రీను, శ్రీకాంత్, దశ్రు నరేష్, పవన్ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## మైనారిటీ క్యాలెండర్ ఆవిష్కరణ




**జయభేరి, ఇల్లందు :**

తెలంగాణ మైనారిటీ గురుకులం ఇల్లందు బాలుర పాఠశాలలో శుక్రవారం టిఎస్ యూటిఎఫ్ టిఎంఆర్ఈఐఎస్ ఖమ్మం వింగ్ 2024 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ భీమనపల్లి కృష్ణ ప్రిన్సిపాల్ చే ఆవిష్కరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దైనంపల్లి కుమారస్వామి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటం చేసే సంఘం టిఎస్ యూటిఎఫ్ అని అన్నారు.

## నూతన వస్త్రాలంకరణ మహోత్సవం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణానికి చెందిన గిరి కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## చెరువు వద్ద శ్రమాధానం

**జయభేరి, మేడిపల్లి :**

స్వచ్ఛ సర్వేక్షన్ 2024 స్వచ్ఛత హీ సేవ లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి చెరువు వద్ద నిర్వహించిన శ్రమాధానం కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ ఇస్లావత్ నమ్య పాల్గొన్నారు. చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా పక్షులకు, మూగ జీవాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున చెరువు వద్ద ఉన్న ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్స్, చెత్త మొదలైన పర్యావారణానికి హానిచేసే వ్యర్థాలు తీసివేయడం జరిగింది. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయవద్దని ఇంటి నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థలను స్వచ్ఛ ఆటోలకు తడి, పొడి, హానికారక చెత్తగా వేరుచేసి మాత్రమే అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.





ప్రజల భాగస్వామ్యం, సహకారంతోనే స్వచ్ఛ పీర్జాదిగూడ నిర్మాణంలో విజయం సాధించగలమని, తద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకర వాతారణాన్ని ఇవ్వగలమని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జ్యోతి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మురళి, నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, నిర్మల, పన్నాభాయ్, నరసింహ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ప్రోటోకాల్ వివాదం

- మున్సిపల్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు
- అభివృద్ధి కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించారా....?
- పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం
- నోరు మెదపని కమీషనర్
- పనులు చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు మేయర్ జోబులొంచి చెల్లిస్తారు

**జయభేరి, మేడిపల్లి :**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్ జక్కవెంకట్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నట్లు.. అందుకు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ హెచ్చరించారు. కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ నిధుల నుంచి కేటాయించిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమాలకు అన్ని తానే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ విషయంలో కమీషనర్ సైతం నోరు మెదపకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.. డిప్యూటీ మేయర్ అయిన తనకు అభివృద్ధి కార్యక్రమాలకు సమాచారం కాని ఆహ్వానం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికే కార్పోరేషన్ లో నిధులు లేకుండా వ్యవస్థను నిర్వీర్యం చేసిన మహానుభావుడు మేయర్ గారు తన ఏకపక్ష వైఖరి కారణంగా పార్టీ లోను తప్పడం లేదన్నారు. తన వర్గం కార్పోరేట్లకు ఒకలా మరోకరికి మరోలా ప్రవర్తించడం విచారకరమన్నారు... ఈ ప్రోటోకాల్ విషయాన్ని జిల్లా అధికారులు, పార్టీ అధిష్టానం తీసుకవేళ్తమని... అవసరమైతే కాంట్రాక్టర్లకు చెల్లింపులపై సమగ్ర విచారణ అధికారులతో పాటు రానున్న కౌన్సిల్ లో ప్రతి చెల్లింపులు,నిధుల దుర్వినియోగం పై కార్పొరేటర్లతో కలసి నిలదిస్తామని హెచ్చరించారు.

## నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన

- ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

**జయభేరి, ఇల్లందు :**

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ దూస జనార్ధర్ ఇల్లందు న్యాయవాదుల కొరకు పార్లమెంట్లో ప్రవేశపెట్టిన నూతన క్రిమినల్ నూతన క్రిమినల్ చట్టాల కాంపెండియం బుక్స్ ను కోర్టు ఆవరణంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి చేతుల మీదుగా మొదటగా ఆవిష్కరించారు.. అనంతరం బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాష్ సందర్భంగా ఉద్దేశించి మాట్లాడుతూ నూతన క్రిమినల్ చట్టాల బుక్స్ ను తెలంగాణ బార్ కౌన్సిల్ నెంబర్ దూస జనార్ధన్ న్యాయవాదులకు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి బార్ తరపున ధన్యవాదాలు తెలిపారు, ఈ నూతన చట్టాలపై సీనియర్, జూనియర్ న్యాయవాదులు, అందరం అవగాహన కల్పించుకోవాలని, నూతన చట్టాల పై పట్టు సాధించాలని, సీనియర్ న్యాయవాదులైన ఎన్. మల్లికార్జునరావు, ఎన్. చెన్నకేశవరావు, ఎస్వీ. నరసయ్య, దంతాల ఆనంద్, పెద్దూరి నరసయ్య, చేతుల మీదుగా జూనియర్ న్యాయవాదులకు నూతన క్రిమినల్ చట్టాల బుక్స్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు జనరల్ సెక్రెటరీ సువర్ణ పాక సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ భుక్య రవి కుమార్ నాయక్, జాయింట్ సెక్రెటరీకీర్తి కార్తిక్ ,ట్రెజరర్ కే ఉమామహేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.








# ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతి పత్రం

- ఐఎఫ్టియు ప్రతినిధి బృందం గుమ్మడి నరసయ్య
- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచండి
- బొగ్గు లారీ లోడింగ్ అన్లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించండి

**జయభేరి, ఇల్లందు :**

సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని ఇతర చట్టబద్ధహక్కులు అమలు చేయాలని గత నాలుగు దశాబ్దాలుగా సింగరేణి బొగ్గు కాటాల వద్ద పనిచేస్తున్న బొగ్గు లారీ లోడింగ్ అన్లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి వారికి ఇస్తున్న వేతనాలు సౌకర్యాలు అమలు చేయాలని శుక్రవారం హైదరాబాదు లో ప్రజాభవన్లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిఎస్ సిడబ్ల్యూయు ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు భట్టి విక్రమార్కకు వివరిస్తూ ఒక పర్మినెంట్ కార్మికుడికి ఇచ్చే జీతంతో పదిమంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారన్నారు. తద్వారా సింగరేణిలో కోట్ల రూపాయలు లాభాలు వస్తున్నాయని ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులకు నామమాత్రపు వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను మోసం చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని ఇతర చట్టబద్ధహక్కులు అమలు చేయాలని పండగ జాతీయ పండుగలకు మస్టర్ తో కూడిన సెలవు ఇవ్వాలని కాంట్రాక్టు కార్మికులకు ఖాళీ కోటర్స్ ను ఇవ్వాలని అన్నారు.

బొగ్గు లారీ లోడింగ్ అన్లోడింగ్ కార్మికులు సింగరేణిలో మొదటి తరం కార్మికులని, ఈ కార్మికులకు ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాసనసభలో లోడింగ్ అన్లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలని చర్చ జరిగిన కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వెంటనే ఈ కార్మికులకు కనీస వేతనాలతో పాటు ఇతర చట్టబద్ధహక్కులు సింగరేణి యాజమాన్యం కల్పించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజబాబు రాంబాబు మేకల శ్రీను సైదులు బాలు నరేష్ ప్రణయ్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యంతర బడ్జెట్ లో విద్యా రంగానికి తీరనిలోటు


- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు హరీష్




**జయభేరి, టెకులపల్లి :**

టేకులపల్లి మండలం లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు హరీష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రం ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్ పూర్తిగా విద్య రంగాన్ని విస్మరించిందని విద్యారంగానికి బడ్జెట్లో పది శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 2.61 శాతం కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ఈ నిధులు ఏమాత్రం సరిపోవని తెలిపారు విభజన చట్టం ప్రకారం తెలంగాణలో త్రిపుల్ ఐటీ, ఐఐటి, ఐఐఎం,లతోపాటు జిల్లాకు నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలని ఉన్న ఈ బడ్జెట్లో ఆ ఉసే లేదని విమర్శించారు, తెలంగాణ పట్ల బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, ఒకవైపు నాణ్యమైన విద్య అందిస్తామని అబద్ధపు మాటలు చెపుతూ నూతన విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టి విద్యను ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయీకరణకు ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు, దేశంలో విదేశీ ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తూ ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసే ప్రయత్నం చేస్తోందని, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారు శైలి సరైంది కాదని దేశం ధర్మం అంటూ గొప్పగా చెప్పుకునే మోడీ ప్రభుత్వ యూనివర్సిటీలకు నిధులు ఎందుకు కేటాయించడం లేదని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకటేష్, ప్రవీణ్ సంతోష్ కుమార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పిల్లలకి అల్పాహారం ఏర్పాటుకు పదివేలు వితరణ




**జయభేరి, టేకులపల్లి :**

టేకులపల్లి మండలం ముత్యాలంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోపదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు దగ్గర్లో ఉండడంతో పాఠశాలలో అదనపుగా స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. సాయంత్రం సమయంలో ఎక్కువ సమయం పాఠశాలలో ఉన్న పిల్లలకి అల్పాహారం ఏర్పాటుకు లక్కినేని శ్యామ్ తన సొంతగా పదివేలు రూపాయలు ఎచ్ ఎం రామ్ చందర్ సింగ్ కి మాజీ సర్పంచ్ రమాదేవి సమక్షంలో అందజేశాడు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు లక్కీనేని మురళి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునికి సన్మానం

- కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలను అభినందించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ ఆలీ షబ్బీర్



**జయభేరి, కామారెడ్డి, ఫిబ్రవరి 2:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా ఇటీవల నియామకమైన మాజీ మంత్రివర్యులు మహమ్మద్ షబ్బీర్ అలీని కామారెడ్డి రక్తదాతల సమూహము ఆధ్వర్యంలో కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు.కామారెడ్డి రక్తదాతల సమూహము,ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల ఆధ్వర్యంలో సంవత్సర కాలంలోనే 1950 యూనిట్ల రక్తాన్ని తలసేమియా చిన్నారులకు అందజేయడం జరిగిందని, గడిచిన 16 సంవత్సరాలుగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తున్నామని వారికి తెలియజేశారు. కామారెడ్డి రక్తదాతల సమూహము ఆధ్వర్యంలో రక్తదానంలో చేస్తున్న సేవలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్, ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్, ఉపాధ్యక్షులు జమీల్ హైమద్ కిరణ్, యువజన కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ లు పాల్గొనడం జరిగింది.

# కొమరారంలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటు చేయండి

- రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు
- బ్యాంకులలో దళారీ వ్యవస్థ లేకుండా చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్




**జయభేరి, ఇల్లందు ఆర్ సి :**

ఇల్లందు యూనియన్ బ్యాంకు లో ఆదివాసీ, గిరిజన రైతులు పంట రుణాలకోసం తిండి, తిప్పలు మాని వ్యవసాయ పనులను వాయిదా వేసుకుంటూ,గడిచిన మూడు,నాలుగు నెలల నుండి యూనియన్ బ్యాంకు చుట్టూ తిరుగుతూ ఇటు పంట రుణం మంజూరు కాక, అటు వ్యవసాయ పనులు చేసుకోలేక రెండు వైపులా నష్టపోతున్నారు. కేవలం వ్యవసాయాన్ని మాత్రమే నమ్ముకొని జీవిస్తున్న రైతులు బ్యాంకు వారి నిర్లక్ష్యం వల్ల, దళారుల వల్ల అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటూ, ఆర్థికంగా నష్టపోతున్నారని బ్యాంకు సిబ్బంది, సంబంధిత ఉన్నత అధికారులు రైతులు పడుతున్న ఇబ్బందులను ఇప్పటికైనా గుర్తించి,తక్షణమే వారికి పంట రుణాలు వీలైనంత త్వరగా ఇవ్వాలని కోరుతూ, ఇకపై మరెవ్వరూ ఇటువంటి ఇబ్బందులకు గురి కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండడం కోసం యూనియన్ బ్యాంక్ ఉన్నతాధికారులు తగు జాగ్రత్తలు తీసుకొని, వారి సేవలను విస్తృత పరచడంతో పాటు రైతులు ప్రతి ఒక్క ఖాతాదారుడు బ్యాంకును స్వేచ్ఛగా,ప్రశాంతంగా వినియోగించుకునే విధంగా దాదాపు 7 గ్రామపంచాయతీల ప్రజలకు కేంద్రంగా ఉన్న కొమారారం గ్రామంలో "కొత్తయూనియన్ బ్యాంకు"ను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మండల యూత్ ప్రెసిడెంట్ ధారావత్ చంద్ర శేఖర్ యూనియన్ బ్యాంకు డిజిఎం హనుమంత రెడ్డిని, ఏజిఎం ప్రకాష్ బాబుని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాదవత్ నరేష్, భూక్యా రమేష్, బానోత్ వెంకటేష్, దారావత్ వినోద్, కాంగ్రెస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.



# పదవీలో ఉన్నా లేకున్నా అభివృద్ధి కి సహకరిస్తా


- సర్పంచ్ సింగం ఆంజనేయులు

**జయభేరి, ఫిబ్రవరి 2 :**

ఐదేళ్ల సర్పంచ్ పదవీ ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ సింగం ఆంజనేయులు అన్నారు. ఈ ఐదేళ్లలో గ్రామ అభివృద్ధి కి శక్తివంచన లేకుండా కృషిచేశానని ఆయన తెలిపారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామపంచాయతి సభ్యుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా గ్రామస్థులు పాలక వర్గానికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సింగం ఆంజనేయులు మాట్లాడుతూ ఐదేళ్లలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని స్పష్టం చేశారు. ఈ పదవి కాలంలో గ్రామానికి నిస్వార్థంతో సేవా చేశామని అదేవిధంగా గ్రామ ప్రజలు సైతం తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారని ఆయన అన్నారు. అభివృద్ధిలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇకపై ప్రత్యేకాధికారుల పాలనలో సైతం అధికారులకు సహకరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ వైద్యనాథ్, ఎంపీటీసీ నాగరాజు, గ్రామ శాఖ అధికారి శోభ రాణి, వార్డు సభ్యులు, సతీష్, ఇంద్రమ్మ, దండు ముత్యాలు, కృష్ణవేణి, పరమేష్, బాలేష్, సురేష్, లావణ్య, బుజ్జి రాజు నాయక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలి

- సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ ఆధ్వర్యంలో
- ప్రభుత్వ సలహా దారులు షబ్బీర్ ఆలీ కి వినతి



**జయభేరి, కామారెడ్డి, ఫిబ్రవరి 2:**

పే స్కేలు అమలు చేయండికామారెడ్డి జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు, ఎస్సి ఎస్టి ఓబీసీ మైనారిటీ మొహమ్మద్ షబ్బీర్ ఆలీని కలిశారు. ముఖ్యమంత్రి కి అత్యంత సన్నిహితులు షబ్బీర్ అలీ ని కలిసి విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలని అప్పటివరకు పే స్కేలు అమలు చేయాలని కోరడం జరిగింది. గతంలో సమ్మె చేసినప్పుడు తమకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ఆయనకు గుర్తు చేయడం జరిగింది. దానికి షబ్బీర్ అలీ స్పందిస్తూ మీ సమస్య మా దృష్టిలో ఉందని త్వరలో సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ , సంఘ ప్రతినిధులు రాములు, చిరంజీవి, శ్రీనివాస్, సూర్య పాల్, సంజీవులు, వేణు, కాళిదాస్ మహమూద్, లింగం, సాయి రెడ్డి నరసింహులు, బాలయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# శాసనమండలి చైర్మన్ గుత్తా జన్మదిన వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ లో చందంపేట మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య గృహంలో తెలంగాణ శాసల మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించిన BRS నాయకులు. ఈ కార్యక్రమంలో చందంపేట రైతుబంధు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కోరుట్ల మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, చందంపేట మాజీ జెడ్పిటిసి సలహాదారులు మోహన కృష్ణ, సోషల్ మీడియా నాయకులు గుండాల వెంకట్ గోవికార్, సురేష్, అఫ్రోజు, సీత, శ్రీను, సిహెచ్ వెంకటయ్య, యువనాయకులు కుంభం మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలి చైర్మన్ గుత్తా కి శాలువాలతో సన్మానం



శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్వగృహంలో గుత్తా సుఖేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేసిన నాయకులు. ఈ కార్యక్రమంలో జిన్నింగ్ మిల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం నలగొండ జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి, దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ ఆల్లంపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# గుత్తా పుట్టినరోజు వేడుకలు

తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను దేవరకొండ పట్టణంలోని పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి బీఆర్ఎస్ నేతలకు, కార్యకర్తలకు తినిపించారు. గుత్తా సుఖేందర్ రెడ్డి నిండు నూరేండ్లు ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని, నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు బాసటగా నిలవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించడమంటే రిజర్వేషన్లను వ్యతిరేకించడమే

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్



**జయభేరి, కామారెడ్డి, ఫిబ్రవరి 2:**

కామారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం ఆర్ .అండ్ .బి అతిథి గృహంలో జిల్లా ఇంఛార్జి బైరపోగు శివకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా గోవిందు నరేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ.. సమాజంలో అణచివేతకు గురైన దళిత వర్గాలకు చేయూతనివ్వడం కోసం రిజర్వేషన్ల కల్పించబడ్డాయి. అలా రిజర్వేషన్లు కల్పించడం వల్ల సమాజంలో చీలిక తీసుకు వచ్చినట్లు కాదని అన్నారు. రిజర్వేషన్ల కల్పన వెనుక ఎంతటి సామాజిక స్ఫూర్తి ఉన్నదో ఎస్సీ వర్గీకరణ వెనుక కూడా అంతే సామాజిక స్ఫూర్తి ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించడం అంటే ఎస్సీ రిజర్వేషన్లను వ్యతిరేకించడం అవుతుందని స్పష్టం చేసారు. కొంత మంది ఎస్సీ వర్గీకరణతో దళితుల మధ్య చీలిక వస్తుందని దుష్ప్రచారం చేస్తూ అడ్డుకోవడానికి కుట్రలు చేస్తుండడం సరికాదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో మాదిగలకు ఉప కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం వేగంగా చర్యలు చేపట్టాలని కోరారు.అందుకోసం క్షేత్ర స్థాయిలో నూతన గ్రామ మండల కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమములో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బైరపోగు శివకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పద్మ రావు మాదిగ, ఎంఎంఎస్ సీనియర్ నాయకులు లక్ష్మి మాదిగ, బాలరాజు మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయి, ఉపాధ్యక్షులు విజయ్ యాదగిరి శంకర్, సుమలత, లలిత, లత, యాదన్న,స్వామి, రాజు, కుంటి లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు పార్లమెంట్ రేసులో శాంత కుమార్

- 14 ఏండ్లుగా పార్టీ ఎదుగుదలకు కృషి
- 2014, 2019లో ఎంపీ టికెట్ త్యాగం
- పార్టీ లైన్ దాటని నేతగా గుర్తింపు
- బీసీ సామాజికవర్గం కూడా కలిసొస్తుందని అంచనా
- హైకమాండ్ వద్ద పరిశీలనలో పేరు

**జయభేరి, మహబూబ్ నగర్ :**

పార్లమెంట్ ఎన్నికలు ఏప్రిల్ లో జరగనున్నాయి. ఈనేపథ్యంలో అన్ని పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి. బీజేపీ సైతం వచ్చే నెల మొదటి వారంలో ప్రకటించాలని భావిస్తోంది. కాగా పాలమూరు లోక్ సభ స్థానం నుంచి పోటీకి బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతకుమార్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. భారతీయ జనతా పార్టీపై చిత్తశుద్ధితో 14 ఏండ్లుగా క్రమశిక్షణ, అంకితభావంతో పార్టీ కోసం పని చేస్తున్నారు. అంతేకాకుండా రెండుసార్లు ఎంపీ టికెట్ ను ఆయన త్యాగం చేయడంతో టికెట్ ఆయనకే వస్తుందనే చర్చ రాజకీయవర్గాల్లో జరుగుతోంది. బీసీ సామాజికవర్గానికి చెందిన నేత కావడంతో ఆ అంశం కూడా ఆయనకు కలిసొస్తుందని భావిస్తున్నారు.

మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయాలని ముగ్గురు నేతలు భావిస్తున్నారు. అందులో మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, శాంతికుమార్, డీకే అరుణ ఉన్నారు. పాలమూరు అసెంబ్లీ టికెట్ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి తనయుడికి దక్కింది. దీంతో ఈసారి జితేందర్ రెడ్డికి టికెట్ ఇవ్వకపోవచ్చనే చర్చ జరుగుతోంది. జితేందర్ రెడ్డి సైతం తన తనయుడి జీవితం కంటే తనకేదీ ముఖ్యం కాదని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా స్పష్టంచేశారు. కాగా గద్వాల జేజమ్మకు అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని అధిష్టానం నిర్ణయించినా ఆమె పోటీ చేయలేదు. బీసీ నేతకు ఇవ్వాలని సున్నితంగా తిరస్కరించింది. అయితే ఆమె సర్వే చేయించుకుందని, ఓటమి తప్పదని రిపోర్ట్ వచ్చాకే తాను అసెంబ్లీ నుంచి తప్పుకున్నారనే ప్రచారం కూడా జరిగింది. అసెంబ్లీలోనే ప్రభావితం చేయలేని డీకే అరుణ.., పార్లమెంట్ లో ఎలా ప్రజలను మెప్పించగలదని అధిష్టానం భావిస్తోందనే చర్చ జరగుతోంది. అధిష్టానం వద్ద శాంతికుమార్ పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.



**2014, 2019లో పార్టీ నిర్ణయం ప్రకారం ఎంపీ టిక్కెట్ త్యాగం చేశారు. నామినేషన్ దాఖలు చేసి ఎన్నికల బరిలో దిగే సమయంలో టికెట్ తెగించాల్సి వచ్చిన ఏమాత్రం ఆవేదన చెందకుండా పార్టీ కోసం మరింత కష్టపడి పని చేశారు. భారతీయ భావజాలం, స్వయం సేవకుడి క్రమశిక్షణ, సనాతన ధర్మ సహనం - సాహసం, క్రీడాకారుల తెగింపు ఈ లక్షణాలన్నీ అయనను సమతుల్య నాయకుడిగా తయారు చేసాయి. భారతీయ జనతా పార్టీ పట్ల చిత్తశుద్ధితో 14 ఏళ్ల నుంచి క్రమశిక్షణ, అంకితభావంతో బిజెపి కోసం కష్టపడుతున్న గొప్ప వ్యక్తి మన శాంతి కుమార్. సీనియారిటీ, ప్రజల్లో ఎనలేని గుర్తింపు ఆయనను పాలమూరు ఎంపీ స్థానానికి అర్హున్ని చేసింది. మళ్ళీ నరేంద్ర మోదీ ప్రధాని కావాలనే లక్ష్యంతో బీసీ నాయకుడైన పాలమూరు మోదీగా పేరుగాంచిన బి శాంతి కుమార్ మీ ముందుకు వస్తున్నాడు.... ఆశీర్వదించండి.**

శాంత కుమార్ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. బాల్య స్వయం సేవక్, మహబూబ్ నగర్, హైదరాబాద్ లో విద్యాభ్యాసం పూర్తిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ, లా పూర్తిచేశారు. ఆయన అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడిగానూ గుర్తింపు ఉంది. ఇన్కం ట్యాక్స్ ఆఫీసర్ గానూ ఉద్యోగం చేశారు. అఖిల భారతీయ ఇన్కం ట్యాక్స్ అధికారుల అధ్యక్షుడిగానూ ఆయన కొనసాగారు. కాగా శాంతి కుమార్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి 2012లో బీజేపీలో చేరారు. అప్పటి నుంచి పార్టీలో రాష్ట్ర స్థాయిలో ముఖ్య బాధ్యతలు నిర్వహిస్తూ పాలమూరు జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషిచేశారు. 2014, 2019లో పార్టీ ఆదేశానుసారం ఎంపీ టిక్కెట్ త్యాగం చేశారు. అయినా ఏమాత్రం ఆవేదన చెందకుండా పార్టీ కోసం పనిచేస్తున్నారనే పేరు ఆయనకుంది. బీసీలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ కేవలం బీజేపీ మాత్రమేనని శ్రేణుల్లో చర్చ ఉంది. అందుకే అసెంబ్లీ ఎన్నికలకు బీసీ సీఎం నినాదంతో వెళ్లిందని కమలనాథులు చెబుతున్నారు. కాగా కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలూ.. అగ్రవర్ణాలకే ప్రాధాన్యతనిస్తూ బీసీలను విస్మరిస్తున్నాయని విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 65 శాతం బీసీ జనాభా ఉన్న మహబూబ్ నగర్ పార్లమెంట్ కు బీసీ అభ్యర్థిని కేటాయించే అవకాశాలే ఉన్నాయి. అదే అగ్రవర్ణాలకు కేటాయిస్తే అన్ని పార్టీల అభ్యర్థులు అగ్రవర్ణాలకు చెందిన వారే అవుతారనే టాక్ ఉంది. ఫలితంగా బీసీ ఓటు చీలిపోయి కాంగ్రెస్ కానీ బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచే పరిస్థితి ఏర్పడే అవకాశముంది. అందుకే బీసీ నేతకిస్తేనే బాగుంటుందా? అనే అంశంపై పార్టీ కసరత్తు చేస్తోంది. భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించింది. ఇదే విషయాన్ని పార్టీ పెద్దలు నరేంద్రమోదీ, అమిత్ షా గార్లు బహిరంగ సభలో పలుమార్లు ప్రకటించారు. భారతీయ జనతా పార్టీ ఒక్కటే తెలంగాణ రాష్ట్రంలో బీసీల ప్రాముఖ్యత గుర్తించి రాజకీయ ప్రాధాన్యత ఇచ్చింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా అగ్రవర్ణాలకే ప్రాధాన్యత ఇస్తూ బీసీలను విస్మరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో 65% బీసీ జనాభా ఉన్న మహబూబ్ నగర్ పార్లమెంటుకు బీసీ అభ్యర్థిని కేటాయించే అవకాశాలే ఉన్నాయి. అదే అగ్రవర్ణాలకు కేటాయిస్తే అన్ని పార్టీల అభ్యర్థులు అగ్రవర్ణాలకు చెందిన వారే అవుతారు. ఫలితంగా బీసీ ఓటు చీలిపోయి కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచే పరిస్థితి వస్తుంది. కాబట్టి భారతీయ జనతా పార్టీలో అర్హుడైన బిసి నాయకుడు బి శాంతికుమార్ గారికే టికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. శాంతికుమార్ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన పాలమూరు బిడ్డ. బాల్య స్వయం సేవక్, మహబూబ్ నగర్, హైదరాబాద్ లో విద్యాభ్యాసం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో B.com, MA, LLB చదివారు. ఆయన అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు కూడా. ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ ఉద్యోగం, అఖిల భారతీయ ఇన్కమ్ టాక్స్ అధికారుల అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించారు.

గుండె నిండా దేశ భక్తి, మనసు నిండా జాతీయ వాదం, భరతమాతకు రుణం తీర్చుకునే గుణం, మోదీ స్వభావం, యోగి ఆచరణ ఉన్న గొప్ప నాయకుడు శాంతి కుమార్. దేశం కోసం, ధర్మం కోసం ఉద్యోగానికి రాజీనామా చేసి 2012లో ఆయన బీజేపీలో చేరారు. అప్పటి నుంచి పార్టీలో రాష్ట్ర స్థాయిలో ముఖ్య బాధ్యతలు నిర్వహిస్తూ పాలమూరు జిల్లాలో పార్టీని సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లారు.



# రూపాయిలకే కిలో రైస్

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 2:**

ధరల పెరుగుదలను అరికట్టేందుకు వచ్చే వారం నుంచి భారత్ రైస్ చౌరవ కింద సబ్సిడీ ధాన్యాన్ని రిటైల్ అవుట్లెట్ల ద్వారా విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రిటైల్ అవుట్లెట్ల ద్వారా కిలో బియ్యాన్ని రూ. 29కి విక్రయించే అధికారిక నిర్ణయం వచ్చే రెండు రోజుల్లో ప్రకటించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం బియ్యం ధరలు ఆకాశన్నంటుతున్నాయి. రిటైల్ మార్కెట్లో సన్నబియ్యం రూ. 50 నుంచి 60 వరకు పలుకుతుంది. ఈ నేపథ్యంలోనే కేంద్రం బియ్యం ధరలను నియంత్రించేందుకు చర్యలు ప్రారంభించింది. భారత్ రైస్ ను కేవలం రూ.29కి విక్రయించేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎగుమతులు, బహిరంగ మార్కెట్ అమ్మకాలపై నియంత్రణలు ఉన్నప్పటికీ.. అధికంగా ఉన్న భారీ వినియోగ బియ్యం రకాల రిటైల్ ధరలను తగ్గించేందుకు ప్రణాళిక రూపొందించనుంది. బియ్యం ధరల సమస్య ఆందోళనకరంగానే ఉంది, ఆశాజనక భారత్ రైస్ చౌరవ ధరలను తగ్గించడంలో కొంత ప్రభావం చూపవచ్చని అధికారవర్గాలు తెలిపాయి. రికార్డు స్థాయిలో ఉత్పత్తి, ఎఫ్సీఐ వద్ద పుష్కలంగా నిల్వలు, ధాన్యం ఎగుమతులపై పలు పరిమితులు, సుంకాలు విధించినప్పటికీ దేశీయంగా బియ్యం ధరలు భారీగా పెరిగాయని ఓ అధికారి తెలిపారు. ప్రస్తుతం, ప్రభుత్వం భారత్ దాల్ కేజీ రూ. 60, భారత్ ఆటా (పిండి) కేజీ రూ.27.5 గా సబ్సిడీ ధరలకు విక్రయిస్తోంది. అదనంగా ఎఫ్సీఐ ఇప్పటివరకు తన మిగులు స్టాక్ల నుంచి బహిరంగ మార్కెట్ విక్రయ పథకం కింద 7 మిలియన్ టన్నుల గోధుమలను బల్క్ గా కొనుగోలుదారులకు విక్రయించింది. అయితే, భారత్ రైస్ కింద.. ఎఫ్సీఐ వద్ద దాదాపు 0.45 ఎంటి నాన్‌ఫోర్టిఫైడ్ రైస్ స్టాక్ను రైతుల సహకార సంస్థ నాఫెడ్, నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్, కేంద్రీయ భాండార్స్ వంటి ఏజెన్సీల ద్వారా రిటైల్ విక్రయాల కోసం మొదటగా అందించనున్నట్లు సమాచారం.. జూలై, 2023 నుండి ఎఫ్సీఐ ప్రస్తుత సంవత్సరానికి 5 ఎంటి కేటాయింపులకు వ్యతిరేకంగా ఇప్పటివరకు వారపు ఇవేలం ద్వారా 0.16 ఎంటి బియ్యాన్ని మాత్రమే విక్రయించగలిగింది. డిసెంబర్లో రిటైల్ బియ్యం ధరలు 12.33% పెరిగాయి. అక్టోబర్ 2022 నుండి బియ్యం ధరలు పెరిగిన స్థాయిలో ఉన్నాయి. ఎఫ్సీఐ స్టాక్ నుండి మిగులు బియ్యాన్ని బహిరంగ మార్కెట్లో విక్రయించడానికి ప్రభుత్వం ప్రయత్నించినప్పటికీ ఇది జరిగింది. ప్రభుత్వం తెల్ల బియ్యం ఎగుమతులను నిషేధించింది. దేశీయ సరఫరాలను మెరుగుపరచడానికి గత సంవత్సరం పార్‌బాయిల్డ్ రైస్పై 20% ఎగుమతి సుంకాలను విధించింది. ప్రస్తుతం, ఎఫ్సీఐ 19.54 మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలను కలిగి ఉంది. మిల్లర్ల నుండి స్వీకరించదగిన 37 మెట్రిక్టన్ను మినహాయించి. జనవరి 1కి 7.61 ఎంటి బఫర్కు వ్యతిరేకంగా బియ్యం స్టాక్ ఉంది.

# ఆ తల్లీ ఆశీర్వాదం ఉంటే సీఎంలు



**జయభేరి, అదిలాబాద్, ఫిబ్రవరి 2:**

ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా.. నేతల కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతోంది. నాగశేషుడిని దర్శించుకున్న నేతలకు వైభవమైన రాజకీయ జీవితం అందించింది. వరుసగా ముగ్గురు నేతలను మరొసారి సీఎం పీఠం అధిరోహించేలా దీవెనలిచ్చిన నాగోబా.. ముచ్చటగా నాలుగవ నాయకుడిని కూడా ముఖ్యమంత్రిగా దీవించి నేతలు కోరిన కోర్కెలు తీర్చిన దైవంగా నిలిచింది. పుష్య మాసం అమావాస్య అర్ధరాత్రి వేళ గంగాజలాభిషేకంతో ప్రారంభమయ్యే నాగోబా జాతర మేస్రం వంశీయుల (గిరిజనుల) అతి పెద్ద పండుగ. నాగోబా జాతర వేళలో ఆదివాసీలే కాదు ఆదివాసీయేతరులు కూడా పెద్ద ఎత్తున దర్శనం చేసుకుంటారు. నేతలు సైతం భక్తి శ్రద్ధలతో నాగోబాకు మొక్కులు చెల్లించుకుంటారు. అలా మొక్కులు చెల్లించుకుని తిరిగి కీలక హోదాలో నాగశేషుడిని దర్శించుకున్న వారిలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి ముందు వరుసలో నిలిచారు. తాజాగా సీఎం హోదాలో తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి దర్శించుకోబోతున్నారు. తెలంగాణ రాష్ట్ర పండగగా కొనసాగుతున్న నాగోబాకు తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా ఫిబ్రవరి 2 న రేవంత్ రెడ్డి రాబోతున్నారు. కెస్లాపూర్ నాగశేషుడిని దర్శించుకున్న ప్రతిసారి రేవంత్ రెడ్డికి కలిసి వస్తుండటంతో ముచ్చటగా నాలుగోసారి నాగోబాను దర్శించుకోబోతున్నారు రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి తొలిసారిగా ఎంపీ పదవిలో కొనసాగిన సమయంలో.. 2021 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లి మండలానికి వచ్చి నాగోబాను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆ తరువాత ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపాన్ని సందర్శించి నివాళులర్పించారు. పీసీసీ అధ్యక్షుడిగా నియమితులయ్యాక.. అదే ఏడాది 9 ఆగస్టు 2021న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లిలో నిర్వహించిన 'దళితగిరిజన' దండోరా భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. మరుసటి ఏడాది 29 జనవరి 2022న నాగోబాను ముచ్చటగా మూడవసారి దర్శించుకున్నారు రేవంత్.

ఆ సమయంలో మరొసారి నాగోబా కు మీరు రావాలని.. ముఖ్యమంత్రి హోదాలో మా దైవాన్ని దర్శించుకోవాలని.. ఆ సమయం దగ్గరలోనే ఉందని.. మెస్రం వంశస్థులు ఆశీస్సులు అందించడం.. సరిగ్గా రెండేళ్లకు ఆ కల నెరవేరడంతో తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా నాగోబాను దర్శించుకోబోతున్నారు సీఎం రేవంత్ రెడ్డి. పీసీసీ ఛీఫ్ గా నాగోబాను దర్శించుకున్న సమయంలో నాగోబా మురాడి దేవాలయ అభివృద్ధి కోసం సొంతంగా నిధులు అందజేస్తానని వారికి హామీ ఇచ్చారు. రూ.40 లక్షలు మేస్రం వంశీయులకు అందజేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ముచ్చటగా నాలుగోసారి రేపు సీఎం హోదాలో తొలిసారి రేవంత్ రెడ్డి నాగోబా ఆలయాన్ని దర్శించుకోబోతున్నారు. అందుకు అన్ని ఏర్పాట్లు చేశారు అధికారులు. ముఖ్యమంత్రి తొలి పర్యటన కావడం.. ఛలో ఇంద్రవెల్లి పేరిట విజయభేరి భారీ బహిరంగ సభ నిర్వహించనుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొండత సంబురం కనిపిస్తోంది. నాగోబాను దర్శించుకున్న ముఖ్యమంత్రుల్లో ముగ్గురు ముఖ్యమంత్రులు ఉమ్మడి రాష్ట్రాన్ని ఏలిన దిగ్గజ నేతలే కావడం విశేషం. మొట్టమొదటిసారి 1995లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు (ఎన్టీఆర్) నాగోబా ను దర్శించుకున్నారు. ఆ సమయంలో నాగోబా ఆలయం శిథిలావస్థలో ఉండటంతో ఆలయ అభివృద్ధికి కోటి రూపాయల నిధులను అభివృద్ధి కోసం విడుదల చేశారు. ఆరేళ్ల తర్వాత 2001లో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కెస్లాపూర్ లో పర్యటించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఆదివాసీ గిరిజనుల ప్రగతి కోసం పలు సంక్షేమ పథకాలను నాగోబా నుండే ప్రారంభించారు. మరో ఆరేళ్ల తర్వాత 2006లో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి ముచ్చటగా మూడవ ముఖ్యమంత్రిగా నాగోబాను దర్శించుకున్నారు. కెస్లాపూర్ , ఇంద్రవెల్లిలో పర్యటించి రైతుల కోసం సాగునీటి పథకాలు మంజూరు చేశారు. ఆ తర్వాత 2014లో తెలంగాణ ఏర్పాటైన తర్వాత మొట్టమొదటి సారిగా దశాబ్దం తర్వాత తొలి ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రానున్నారు.



# నేనావత్ బాలు నాయక్ కు మంత్రి పదవి రావాలి

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన చింతపల్లిమైనార్టీ నాయకులు

**జయభేరి, దేవరకొండ :**

చింతపల్లి ముస్లిం మైనారిటీ నాయకులు దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కు మంత్రి పదవి రావాలని శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బాలు నాయక్ మంత్రి పదవి వస్తే దేవరకొండ నియోజకవర్గం తో పాటు చుట్టుపక్కల మండలాలు అభివృద్ధి పథంలో పరుగుతీస్తాయని వాళ్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా సమావేశంలో కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ జహంగీర్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్ పాషా ఉప సర్పంచ్ సలీం పాషా, షాబుద్దీన్, సిద్ధిక్ , అలీమ్ పాషా, గాలిబ్, జానీ, ఖలీల్, రెహమాన్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బాపురెడ్డిని పరిమర్శించిన మాజీ జడ్పి టిసి పడిగేలా



**జయభేరి, కామారెడ్డి, ఫిబ్రవరి 2:**

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు చిన్న బాపురెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే రంగంపేట గ్రామ మాజీ సర్పంచ్ శ్యాము గౌడ్ కాలుకు ఆపరేషన్ కావడంతో కూడా పరామర్శించారు. సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు బాపు రెడ్డికి ధైర్యం చెప్పారు. ఇటీవల గుండె జబ్బులు చాలా మందికి వస్తున్నాయి టైం కు మందులు వాడాలని సూచించారు శ్యాము గౌడు వైద్యం కైనా ఖర్చులు సంబంధించిన కాగితాలు తీసుకురావాలని ఎంపీ బీబీ పాటిల్ దృష్టి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అదేవిధంగా చర్యలు తీసుకుంటామని ఎంపీపీ దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు సూచించారు. వీరి వెంట కామారెడ్డి జిల్లా టిఆర్ఎస్ యూత్ నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి, గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్, పోతుల లింగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రవి, గంగాధర్, సంజీవరెడ్డి, బాలరాజ్ తో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం స్కూల్ ను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

రామాంతపూర్ డివిజన్ ఇంద్రానగర్ ఉర్దూ మీడియం స్కూల్ ను సందర్శించి స్కూల్ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసినా ఎమ్మెల్యే. స్కూల్ లో తరగతి గదులు మరియు భోజన వసతులను పరిశిలించి అధ్యాపకులతో మాట్లాడి స్కూల్ కి సంబందించి ఏటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తిసుకొస్తే తక్షణమే సహాయ సహకారాలు అందిస్తామనీ గౌరవ ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో బిఅర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు, సాలార్, శ్రీకాంత్ గౌడ్, బోసాని పవన్, సురం శంకర్, మారుతి, లడ్డు, అద్విత్, రామకృష్ణ, మజీద్ పేదలు తదితరులు పాల్గోన్నారు.





నిమ్స్ హాస్పటల్ లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నా చర్లపల్లి డివిజన్ కి చెందిన రాజేశ్వర్ రెడ్డి అమ్మ కమలని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో BRS పార్టీ Dr. AS రావు నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, BRS పార్టీ చర్లపల్లి డివిజన్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జయభేరి, ఉప్పల్**

# గూఢచారి పాత్రలో అలియా

బాలీవుడ్ భామలు అలియా భట్, శార్వరీ వాఘ్ త్వరలో ఓ సినిమాలో కలిసి నటించనున్నారు. ఓ సీనియర్ తార వర్ధమాన నటితో కలిసి తెర పంచుకోనుండడం ఈ సినిమా ఎలా ఉంటుందోననే విషయమై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొన్నది. మహిళా ప్రధాన నేపథ్యమున్న ఈ ప్రాజెక్ట్‌ను యష్‌రాజ్ ఫిలిమ్స్ (వైఆర్ఎఫ్) సంస్థ నిర్మిస్తున్నది. 'ది రైల్వే మెన్' వెబ్ సిరీస్‌తో డైరెక్టర్‌గా అరగేట్రం చేసిన శివ్ రావైల్ దర్శకత్వం వహించనున్నారు. ఈ ఏడాదే ప్రొడక్షన్ ప్రారంభం కానున్న ఈ చిత్రంలో ముద్దుగుమ్మలిద్దరూ సూపర్ ఏజెంట్లుగా కనిపించనున్నారు.
చేపట్టిన ప్రాజెక్టులను తనదైన పనితీరుతో రూపొందించడం ద్వారా ఈతరం నాడి తెలిసిన డైరెక్టర్‌గా సినీజనాలు చెప్పుకొంటున్న శివ్ రావైల్ మహిళా నేతృత్వంలో వస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను సైతం అద్భుతంగా మలుస్తాడని చర్చ నడుస్తున్నది. సీనియర్ నటి అలియా భట్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, యువ నటి శార్వరీ వాఘ్ కూడా కీలక పాత్ర పోషిస్తున్నదని సమాచారం. ఆదిత్య చోప్రాకు చెందిన అనేక చిత్రాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన శివ్ రావైల్ ఇటీవల 'ది రైల్వే మెన్' వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించారు.



# సంక్రాంతికి విశ్వంభర



మెగాస్టార్ చిరంజీవి శుక్రవారం తన తాజా చిత్రం 'విశ్వంభర' సెట్‌లోకి అడుగుపెట్టారు. సోషియో ఫాంటసీ అడ్వెంచర్ కథాంశంతో దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. ఈ సినిమా కోసం చిరంజీవి ఫిజికల్‌గా ఫిట్‌గా తయారయ్యారు. ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన జిమ్ వీడియో వైరల్‌గా మారింది. దాదాపు 13 భారీ సెట్స్ ద్వారా విశ్వంభర ప్రపంచాన్ని సృష్టించింది చిత్ర బృందం. చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక వ్యయంతో రూపొందిస్తున్న చిత్రమిదని, విజువల్స్ మరోస్థాయిలో ఉంటాయని అం టున్నారు. చిరంజీవి షూటింగ్‌లో జాయిన్ అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకునేలా ఉంది. కాగా ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 10న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు.

# యానిమల్ సీక్వెల్ అప్పుడేనా.. షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ అవుతుందంటే?

'యానిమల్' సీక్వెల్ 2025లోనే రానున్నదా?.. అంటే ఔననే సమాధానమే ఇస్తున్నది బాలీవుడ్ మూవీ బజార్. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'యానిమల్'పై ప్రేక్షకుల నుంచి విభిన్న స్పందన వచ్చింది. సినిమాలోని శృంగారం, క్రూరత్వంపై విమర్శకులు మండిపడ్డారు. ఈ నేపథ్యంలో 'యానిమల్'కు సీక్వెల్‌గా 'యానిమల్ పార్క్' పేరుతో మరో చిత్రం రాబోతున్నట్లు ఇప్పటికే చిత్రబృందం ప్రకటించిన విషయం విదితమే. అయితే, ఈ సీక్వెల్ నిర్మాణానికి సంబంధించిన తాజా వార్త ప్రేక్షకుల్లో ఆసక్తి రేపుతున్నది. ఈ ఫిబ్రవరిలోనే సీక్వెల్.. రచన దశకు వెళ్తుందని సందీప్‌రెడ్డి వంగా సన్నిహిత వర్గాలు చెబుతున్నారు. తాజా సమాచారం ప్రకారం.. 'యానిమల్ పార్క్' నిర్మాత భూషణ్ కుమార్ ప్రస్తుతం హీరో ప్రభాస్‌తో 'స్పిరిట్' చిత్రీకరణ పనులను కొద్ది నెలల్లో ప్రారంభించే పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ కారణంగా డైరెక్టర్ సందీప్ ఇచ్చిన ప్లాట్‌లైన్ ఆధారంగా ప్రస్తుతానికి సమయం వృథా కాకుండా సీక్వెల్ స్క్రిప్ట్‌ను డెవలప్ చేసే పనిలో రైటింగ్ టీమ్ నిమగ్నం కానున్నది.



# మోస్ట్ టాలెంటెడ్ టబు

టాలీవుడ్, బాలీవుడ్‌లో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది టబు. ఈ సీనియర్ హీరోయిన్ వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తున్న కొత్త సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వీడియో రూపంలో అందించారు మేకర్స్. కరీనాకపూర్ ఖాన్, కృతిసనన్, టబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం The Crew (వర్కింగ్ టైటిల్). ఈ చిత్రాన్ని మార్చి 29న విడుదల చేయనున్నట్టు తెలియజేస్తూ కొత్త వీడియోను షేర్ చేశారు. కొత్త పోస్టర్, కొత్త టైటిల్‌ను త్వరలోనే లాంఛ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. రాజేశ్ కృష్ణన్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని ఏక్తాకపూర్, రియాకపూర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో పంజాబీ యాక్టర్ దిల్జిత్ దోసాంజ్, కపిల్ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో టబు, కృతిసనన్, కరీనాకపూర్ ఖాన్ ఎయిర్‌హోస్టెస్‌లుగా నటిస్తున్నట్టు వీడియోతో క్లారిటీ ఇచ్చాడు డైరెక్టర్. మరి ఎలాంటి కథాంశంతో ప్రేక్షకులను అలరిస్తారనేది ప్రస్తుతానికి సస్పెన్స నెలకొంది.



# నిజజీవితానికి దగ్గరగా...



గత ఏడాది నవంబర్‌లో మెగా హీరో వరుణ్‌తేజ్‌తో వివాహబంధంలోకి అడుగుపెట్టింది లావణ్య త్రిపాఠి. ప్రస్తుతం ఈ దంపతులిద్దరూ ఎవరి కెరీర్‌లో వారు బిజీ అయిపోయారు. వరుణ్‌తేజ్ వంటి అర్థం చేసుకునే జీవిత భాగస్వామి దొరకడం అదృష్టమని, కెరీర్ విషయంలో కావాల్సినంత స్వేచ్ఛగా ఉన్నానని చెప్పింది లావణ్య త్రిపాఠి. ఆమె ప్రధాన పాత్రలో నటించిన వెబ్‌సిరీస్ 'మిస్ పర్ఫెక్ట్' శుక్రవారం నుంచి డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతున్నది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ 'రొమాన్స్, కామెడీ కలబోసిన కథ ఇది. ఈ సిరీస్‌లో నేను మిస్ లావణ్య, లక్ష్మి అనే క్యారెక్టర్స్‌లో నటించాను. తను ఓ పర్ఫెక్షనిస్ట్. ప్రతి పనిలో పర్ఫెక్ట్‌గా ఉండాలనుకోవడం వల్ల కొన్ని ఇబ్బందులొస్తాయి. నా పాత్ర ఎమోషన్స్‌తో సాగుతుంది' అని చెప్పింది. తన వ్యక్తిగత జీవితానికి ఈ రెండు పాత్రలు చాలా దగ్గరగా ఉంటాయని, ఇంట్లో ఉన్నప్పుడు లక్ష్మిలా, సెట్‌లో మాత్రం లావణ్య క్యారెక్టర్‌లా పర్ఫెక్షన్ కోరుకుంటానని చెప్పింది. ఈ సిరీస్ వరుణ్‌తేజ్‌కు కూడా బాగా నచ్చిందని, దీని గురించి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ కూడా చేశాడని లావణ్య త్రిపాఠి తెలిపింది. 'నేను గతంలో థ్రిల్లర్, యాక్షన్ సిరీస్‌లు చేశాను. దాంతో ఇప్పుడు రొమాంటిక్ కామెడీ చేయడం చాలా ఈజీగా అనిపించింది. సినిమాల విషయంలో నేను సెలెక్టివ్‌గా ఉంటా. తక్కువ సినిమాలు చేసినా నటిగా గుర్తుండిపోవాలనుకుంటా. ప్రస్తుతం ఓ కొత్త హీరోతో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలో సినిమా పూర్తి చేశాను. అందులో పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తా. మరో తమిళ సినిమా చేస్తున్నా' అని లావణ్య త్రిపాఠి చెప్పింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com